క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మలేరియా నియంత్రణ జిల్లా అధికారి రవీంద్ర రత్నాకర్



సత్తెనపల్లి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా నియంత్రణ జిల్లా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ అన్నారు. మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్నెపూడిలో నమోదైన డెంగీ లక్షణలతో నమోదైన బాధితుడి ఇంటిని మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి జరుగుతున్న జ్వరాల సర్వే, లార్వా సర్వే, పీడీపీ వర్క్‌ను తనిఖీ చేశారు. అనంతరం రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ ఇటీవల గ్రామాలలో కురుస్తున్న వర్షాల వలన అనేక పల్లపు ప్రాంతాల్లో వర్షంనీరు చేరి నిల్వ ఉండటం వలన దోమలు విస్తారంగా వృద్ధి చెంది అనేక రకాల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించుట ద్వారా దోమల పెరుగుదలను అరికట్టి, దోమకాటు ద్వారా వచ్చేవ్యాధులను నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధికారులు పి.వెంకటరావు, షేక్ మహమ్మద్ ఖదీర్, సూపర్ వైజర్ సంపూర్ణ, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు స్వరూప రాణి, మరియమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ పారా మెడికల్ సీట్లకు దరఖాస్తులు

సత్తెనపల్లి: ప్రభుత్వ ఉచిత సీట్లు కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల ఈనెల 24వ తేదీ లోగా కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లి లోని వేద ప్రకాష్ పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.నాగలక్ష్మి మంగళవారం కోరారు. ఇంటర్ ఉత్తీర్ణులైన అన్ని గ్రూప్‌ల విద్యార్థులు రెండు సంవత్సరాల పారా మెడికల్ గ్రూపు లలో చేర వచ్చునన్నారు. మెడికల్ లాబ్ టెక్నీషియన్, ఆప్తమలజి, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, అనస్తీసియా టెక్నీషియన్, హెల్త్ అసిస్టెంట్ మేల్ కోర్సులలో ఉచిత ప్రభుత్వ సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలను 9491300312 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి

నాదెండ్ల: వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ఆవుల భాస్కర్ తెలిపిన వివరాల మేరకు, నాదెండ్ల గ్రామానికి చెందిన విప్పర్ల మోహనరావు (50) తన తల్లి మృతి చెంది 30 రోజులు కావటంతో తాను భార్య ప్రమీలతో కలిసి చిలకలూరిపేటలోని దేవాలయంలో నిద్ర చేసేందుకు సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఆటోలో బయలుదేరారు. ఆటోడ్రైవర్ వజ్జా కోటేశ్వరరావు వేగంగా వాహనం నడపటంతో నల్లమోతు గోపాలరావు ఇంటి వద్దకు వచ్చేసరికి మలుపు వద్ద అదుపుతప్పి ఆటో బోల్తాపడింది. మోహనరావు తలకు బలమైన గాయాలు కాగా, ప్రమీలకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మోహనరావును చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డ్యూటీ డాక్టర్ వైద్య పరీక్షలు చేయగా, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మోహనరావు కుమారుడు విప్పర్ల సునీల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పురుగు మందు నీళ్లు తాగి 11 మేకలు మృతి

బొల్లాపల్లి: పురుగు మందు కలిసిన నీరు తాగడటంలో మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని గరికపాడు గ్రామ పొలాల్లో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన అరవా నాగేశ్వరరావుకు 20 మేకలు ఉన్నాయి. వీటిని మేతకు గ్రామ తూర్పు వైపు పొలాలకు తోలుకెళ్లాడు. పొలంలో పురుగు మందు కలిసిన నీళ్లను జీవాలు తాగడటంతో 11 మేకలు మృతి చెందాయని వాపోయాడు. జీవాలు జీవనోపాధి అని ఆవేదన చేందాడు. వీటి విలువ సుమారు రూ 2 .75 లక్షలు ఉంటాయని బాధితుడు వేదన.



ప్రజా సేవలకు సలాం



ఈమె పెద్దిపోగు దానమ్మ. వితంతువు. ఇనిమెట్ల గ్రామం. చదువు లేదు. భర్త చనిపోయాడు. దరఖాస్తు చేసుకోవడం కూడా చేతకాదు. లింగాల మున్నీని వలంటీర్‌గా పెట్టారు. నా పరిస్థితి తెలుసుకుని దగ్గరకు వచ్చి పింఛన్‌కు దరఖాస్తు చేసింది. వెంటనే పింఛన్ మంజూరు చేయించింది. వలంటీర్ లేకుంటే నా పరిస్థితి దారుణంగా ఉండేదని ఆమె కరోనా కాలాన్ని గుర్తు చేసుకుంది.



వృద్ధాప్యంతో నడవలేక పోతున్నా. ఇంటి నుంచి బయటకు రావడానికి చాలా కష్టంగా ఉంది. గ్రామ వలంటీరుగా పనిచేస్తున్న సురేష్ నా పింఛన్‌ను ప్రతి నెల 1వ తేదీ తెల్లవారుజామున ఇంటికి వచ్చి నిద్ర మంచం పైనే నాకు పింఛన అందిస్తున్నాడు. చాలా మంచి వలంటీరు. కరోనా కాలంలో మా కుటుంబానికి అండగా ఉన్నాడు. రెడ్డిగూడేనికి చెందిన వృద్ధుడు కుంభా కోటేశ్వరరావు వారి సేవలను గుర్తు చేసుకున్నాడు.



మండలంలోని చల్లగుండ్లకు చెందిన దగ్గుల రవి దివ్యాంగుడు. నడవ లేడు.. సక్రమంగా మాట్లాడ లేడు. రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లాడు. మూడు రోజుల తర్వాత కోమా నుంచి బయటకు రాగానే విషయం తెలుసుకున్న చల్లగుండ్ల వలంటీర్ బలుసుపాటి శివనాగరాజు గుంటూరులోని వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేశాడు.

- నాలుగేళ్లుగా ప్రజల మన్ననలు పొందుతున్న వలంటీర్లు
- రాజకీయాలకు అతీతంగా సేవలు

సత్తెనపల్లి/రాజుపాలెం: వలంటీర్ల సేవలకు ప్రజలు సలాం అంటున్నారు.. ఏ సమస్య వచ్చిన మేమున్నమంటూ ప్రజలకు అండగా ఉంటున్నారు. ఇక ప్రభుత్వ అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి గడపకు చేరువ చేస్తున్నారు. ఒకటికి రెండు సార్లు తిరిగి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. పసిబిడ్డ నుంచి అవ్వతాతల వరకు వీరి సేవలు అందుతున్నాయి. కరోనా సమయంలో ప్రాణభయంతో బయటికి వచ్చే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితిలో కూడా ప్రతి ఇంటికి వెళ్లి పరిస్థితి వాకబు చేశారు. అవసరమైన మందులు సరఫరా చేశారు. ఆస్పత్రిలో వైద్యం అవసరమైన వారిని వైద్యశాలకు తరలించి అనేక మంది ప్రాణాలు కాపాడారు. సత్తెనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 75 సచివాలయాల పరిధిలో 1,488 మంది వలంటీర్లు ఉన్నారు. తమకు కేటాయించిన 50 గృహాల్లోని అర్హులకు నాలుగేళ్లుగా కావాల్సిన పత్రాలను తీసుకుని, సచివాలయాల్లో అప్‌లోడ్ చేయించి వారికి ఆయా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చేస్తూ సేవలు అందిస్తున్నారు. కేవలం రూ.5 వేలు గౌరవ వేతనం అందుకుంటూ సేవదృక్పథంతో సేవలు కొనసాగిస్తున్నారు.



పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బుడేటి అంజమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఉంటే అక్కడకు వెళ్లి పింఛన్ అందిస్తున్న వలంటీర్ తిరుమల(ఫైల్)



ప్రకాశం జిల్లా మార్కాపురం వెళ్లి పింఛన్‌కు వేలి ముద్ర వేయించుకుంటున్న వలంటీర్ దివ్య(ఫైల్)

ఇష్టం వచ్చినట్లు మాటలు..



వారాహి వాహనంపై చిందులేసుకుంటూ ఎవ్వనిని పడితే వారిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. గ్రామ వలంటీర్లు ఆంధ్రాలో ఒక పెద్ద వ్యవస్థ. కరోనా కాలంలో మీరు హైదరాబాద్‌లో ఇంటిలో పడుకుంటే మేము ప్రాణాలు ఫణంగా పెట్టి ఇంటింటికి తిరిగి సేవ చేశాం. మీ పద్ధతి మార్చుకుని క్షమాపణ చెప్పారు.

– కాపర్తి హనుమంతరావు, గ్రామ వాలంటీరు, రెడ్డిగూడెం.

క్షమాపణ చెప్పాలి



గ్రామ వలంటీర్లను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. పవన్‌కళ్యాణ్‌కు కూడా ఇంటిలో ఆడపడుచులు ఉన్నారు. మేము ఇంటింటికి వెళ్లి సేవా కార్యక్రమాలు చేస్తుంటే మహిళలను ట్రాప్ చేసి సంఘవిద్రోహ శక్తులకు చేరవేస్తున్నారని అనడం విడ్డూరంగా ఉంది. వెంటనే వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి.

– కిష్టం సరోజిని, వలంటీర్, గణపవరం

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై కేసులు



నకరికల్లు: మండలంలో 2,478 విద్యుత్ మీటర్లు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 135 మందికి రూ.4.88 లక్షల అపరాధ రుసుం విధించినట్లు ఆశాఖ ఈఈ బి.విజయకృష్ణ హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం విస్తృత నిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసరావు, 49 మంది అధికారులు, 147 మంది సిబ్బంది 49 బృందాలుగా ఏర్పడి మండలంలో తనిఖీలు చేపట్టామన్నారు. విద్యుత్‌చౌర్యంపై 94408 12263, 94408 12360 నంబర్లకు సమాచారమివ్వాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కార్యక్రమంలో డీఈఈలు కె.రవికుమార్, ఎం.రవికుమార్, బి.వెంకటేశ్వరరెడ్డి, ఏఈలు కె.కోటేశ్వరరావు, ఏ చంద్రశేఖర్, ఆర్.దానియేల్ పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణాల ఎంపిక పరీక్ష

క్రోసూరు: దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయ ఉపకరణాలు ఉచితంగా అందజేసేందుకు అర్హుల ఎంపిక స్థానిక ఎస్సీ మోడల్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ఆలింగో సంస్థ ఆధ్వర్యంలో క్రార్యకమం చేపట్టారు. శిబిరంలో 160 మంది దివ్యాంగులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఎంపీడీఓ మహేష్ పర్యవేక్షించారు.

జగనన్న సురక్షతో ప్రతి అర్హుడికి న్యాయం

ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ

సత్తెనపల్లి: అర్హులందరికీ న్యాయం చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టారని ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మండలం భీమవరంలో ఎంపీడీఓ సత్యనారాయణ, లక్కరాజుగార్లపాడు గ్రామంలో తహసీల్దార్ ఎస్. సురేష్ బృందాలు మంగళవారం పాల్గొన్నాయి. ఈ సందర్భంగా అర్హులైన వారికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. భీమవరంలో 333 దరఖాస్తులకు గాను 311 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అలాగే లక్కరాజుగార్లపాడు గ్రామంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ దామచర్ల ధనలక్ష్మి, ఉద్యాన శాఖాధికారి సీహెచ్ జనసీ, ఏపీఎం శిఖా కృపావేణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆషా, లక్కరాజుగార్లపాడు సర్పంచి జొన్నలగడ్డ మరియమ్మ, ఎంపీటీసీ జొన్నలగడ్డ మౌనిక, ఈఓపీఆర్‌డీ దయాసాగర్, ఏఈ పీఆర్ రామ్మోహన్‌సింగ్, ఏఈ గృహనిర్మాణ శాఖ సుబ్బారావు పాల్గొన్నారు.

అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందాల్సిందే....

అర్హత ఉండి సంక్షేమ పథకం అందలేదన్న మాట పేదల నోట వినిపించరాదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చెల్లంచర్ల సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 5,6 వార్డులకు సంబంధించి మంగళ వారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 1,319 గృహాల గాను 1,049 గృహాలకు సర్వే చేశారు. 449 దరఖాస్తులకు గాను 427 సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత పేదలందరికీ ఇళ్లు పథకంలో సకాలంలో గృహ నిర్మాణం పూర్తి చేసిన 6వ వార్డుకు చెందిన మల్లెల శేషమ్మ, 65 గృహలకు గాను 52 గృహలకు సేవలందించిన వార్డు వలంటీర్ అంకేశ్వరి, 449 సేవలందించిన వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శి హరి పూజితను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, మేనేజర్ పేరం సాంబశివరావు, ఆరో వార్డు కౌన్సిలర్ సదనం సత్యవాణి పాల్గొన్నారు.



భీమవరంలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ సత్యనారాయణ

ముప్పాళ్ల, చాగంటివారిపాలెంలో..

ముప్పాళ్ల: మండల కేంద్రమైన ముప్పాళ్ల, చాగంటివారిపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులు మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ ఎం.భవానీశంకర్, ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాద్ పాల్గొని ధ్రువీకరణపత్రాలు అందించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సతీష్, ఎం.చంద్రశేఖర ప్రతాప్, వైస్ ఎంపీపీ రాయన్న, కోఆప్షన్ సభ్యుడు అజ్గర్‌వలి, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంజేఎం రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, జేసీఎస్ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, నక్కా శ్రీనివాసరావు, పీలా లక్ష్మయ్య పాల్గొన్నారు.

పెదకూరపాడు: జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష అన్ని క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి అన్నారు. మండలంలోని హుసేన్ నగరం, గారపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి కంకణాల శివాజీ, సచివాలయ కన్వీనర్ మాగులూరి అనిల్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ షరీఫ్, ఎంపీటీసీ మంచాల అనూరాధ, గణేష్ మాధవరాలు, మండల ప్రత్యేకాధికారి ధనలక్ష్మి, తహసీల్దార్ క్షమారాణి, ఎంపీడీఓనరసింహారావు పాల్గొన్నారు.



చింతపల్లిలో ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ

జగనన్న సురక్షతో అర్హులకు మేలు

అచ్చంపేట: సంక్షేమ పథకాలు, ప్రజాసమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపీడీఓ పి.శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన సర్వేలో 90 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, ఎంపీటీసీ గుర్రం ఏడుకొండలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోగంటివారిపాలెంలో....

మండలంలోని కోగంటివారిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ ఎస్సార్కే సాయి రెడ్డి, తహసీల్దారు సీహెచ్ పద్మాదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొని ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి బోనం నగిరెడ్డి, మాజీ సర్పంచి సుంకర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రాజుపాలెం మండలంలో..

రాజుపాలెం: మండలంలోని గనపవరం గ్రామ సచివాలయం-2, కోటనెమలిపురిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. గణపవరంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఏ నళిని, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, జెడ్పీటీసీ సభ్యుడు దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మంచు నందనం, డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం



పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న గ్రామ వలంటీర్లు

అచ్చంపేట: సేవా దృక్పథంతో పనిచేస్తుంటే కించపరుస్తూ మాట్లాడిన పవన్ కళ్యాణ్‌కు పిచ్చి పట్టిందని, వెంటనే పిచ్చాసుపత్రిలో చేర్పించాలని గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేటలో వలంటీర్లు నిరసన ప్రదర్శన చేశారు. ఆంజనేయ విగ్రహ సెంటర్‌లో పవన్‌కళ్యాణ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు. సేవావజ్ర అవార్డు గ్రహిత సందెపోగు లింకన్ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలోను తమ ప్రాణాలను లెక్కచేయక బాధితులకు సేవలు చేసిన తమను కించపరచిన పవన్‌కళ్యాణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. బేషరతుగా వలంటీర్లకు క్షమాపణలు చెప్పాలన్నారు. సేవారత్న అవార్డు గ్రహిత ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అగౌర పరచిన పవన్‌ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వలంటీర్లు డేగెల శ్రీనివాసరావు, తెల్లపాటి నాగేశ్వరరావు, షైలా భాను, నాగమణి, విజయ, రాజేశ్వరి, తాళ్లూరి నాగేశ్వరరావు, గండికోట వెంకట్, రామిశెట్టి రామకృష్ణ, సత్తెనపల్లి నవీన్, మౌలాలి పాల్గొన్నారు.

వేల్పూరులో..

వేల్పూరు(అచ్చంపేట): మండలంలోని వేల్పూరులోని గ్రంథశిరి రోడ్డుపై మంగళవారం గ్రామ వలంటీర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గ్రామ వలంటీర్లు శిఖా తిమోతి, వేమవరపు నాగేశ్వరరావు, చిల్కా విజయ్ కుమార్, నందిగం గురుస్వామి, శిఖా సునీల్‌కుమార్ పాల్గొన్నారు.



అమరావతిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వలంటీర్లు

పవన్‌కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

అమరావతి: వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని సేవవజ్ర అవార్డు గ్రహిత వలంటీర్ వి.అనూషా డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వలంటీర్లు నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవ చేస్తూ విశేష సేవలందిస్తున్న వారిపై తప్పుడు, అసత్య ఆరోపణలు చేయడం దారుణమన్నారు. వలంటీర్లకు క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు మద్దతు తెలిపారు.



కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి

సత్తెనపల్లి: కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని పల్నాడు జిల్లా మలేరియా నియంత్రణ అధికారి కె. రవీంద్ర రత్నాకర్ అన్నారు. సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారిణి శ్రీలక్ష్మీ కవిత ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25 వరకు నిర్వహించనున్న జనాభా స్థిరీకరణ పక్షోత్సవం కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. తొలుత జనాభా దినోత్సవ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారులు పి.వెంకటరావు, షేక్ మహమ్మద్ ఖదీర్, సూపర్ వైజర్స్ వెంకటేశ్వర్లు, సంపూర్ణ, వరలక్ష్మి, మార్గరెట్ పాల్గొన్నారు.

అచ్చంపేట: జనాభా నియంత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవంలో భగంగా స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజేష్, డాక్టర్ ఇన్నారావు, హెల్త్ ఎడ్యుకేటర్ పార్వతి పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రవీంద్రరత్నాకర్, డాక్టర్ శ్రీలక్ష్మీ కవిత, తది తరులు

మాదల(ముప్పాళ్ల): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మాదలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు పీ రమాదేవి, ముప్పాళ్ల, మాదల, నార్నెపాడు గ్రామాల్లో నిర్వహించిన ర్యాలీలలో వైద్యులు జయకృష్ణ, ఆరోగ్య పర్యవేక్షకులు ఏ పీటర్‌దానియేన్, నాగమల్లేశ్వరరావు, జోస్పిన్ రాణి, సీహెచ్‌ఓ మనుతేజ, కరిముల్లా, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: భవిష్యత్ జనాభా సంఖ్యకు అనుగుణంగా నేటితరం నుంచే ఆర్థికవనరుల సమీకరణకు విద్యార్థులు తగిన ఆలోచన చేయాలని విశ్రాంత అధ్యాపకుడు కె.మహేశ్వరరావు అన్నారు.



అచ్చంపేటలో ర్యాలీ..

లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవంను పురస్క రించుకుని జనాభా పెరుగుదల భవిష్యత్ సామాజిక స్థితిగతులు అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వరరావు, సీనియర్ సభ్యులు కంబాల వెంకటేశ్వరరావు, కె.విష్ణువర్ధనరావు, తవిటి భావన్నారాయణ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానో పాధ్యాయురాలు వై.విజయరోహిణి పాల్గొన్నారు.

రాజుపాలెం మండలంలో..

రాజుపాలెం: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రవితేజ నాయక్ పాల్గొన్నారు. మొక్కపాడులో డాక్టర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు జీవన్‌రావు, ఉషారాణి, గంగాధర్, సీహెచ్‌ఓ దేవానాయక్, ఏఎన్‌ఎం లక్ష్మీదుర్గ, ఆదిలక్ష్మి, హన్నకుమారి, రాజ్యలక్ష్మి, రమాదేవి, శివాంజనేయులు పాల్గొన్నారు.